వైద్య శిబిరాలను సందర్శించిన డీఎంహెచ్‌వో

మందులను పరిశీలిస్తున్న వెంకటరమణ

విద్యానగర్, ఫిబ్రవరి 20 : ఆరోగ్య మహిళా కార్యక్రమంలో భాగంగా సప్తగిరి కాలనీ లోని కాశ్మీర్ గడ్డ, కట్టరాంపూర్‌లోని చైత న్య క్లబ్‌లో మహిళల కోసం ఏర్పాటు చేసిన వైద్య శిబిరాలను, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి, డాక్టర్ కే వెంకటరమణ సందర్శించారు. ఈ వైద్య శిబిరానికి హాజరైన మహిళలతో మాట్లాడి వారి యొక్క ఆరోగ్య సమస్యలను అడిగి తెలుసుకున్నారు. రోగులకు అందుతున్న సేవలపై సంతృప్తి వ్యక్తం చేశారు. ఆరోగ్య మహిళా పథకంలో భాగంగా వైద్య పరీక్షలు చేసి, ప్రధానంగా మహిళల్లో వచ్చే 8 రకాల వ్యాధులు క్యాన్సర్ స్క్రీనింగ్, సూక్ష్మ పోష లోపాలు, మూత్ర నాళ ఇన్ఫెక్షన్స్, రుతుస్రావ సమస్యలు, మెనూపాస్ నిర్వహణ, లైంగిక వ్యాధుల నిర్వ హణ, శరీర బరువు నిర్వహణ వ్యాధులకు పరీక్షలు చేసి, చికిత్స అందించనున్నట్లు తెలి పారు. డాక్టర్లు సనా జవేరియా, యుపీహెచ్‌సీ వైద్యాధికారులు పాల్గొన్నారు.

పోస్టల్ చట్టం ఉపసంహరించుకోకపోతే సమ్మె ఉధృతం

నిరసన తెలుపుతున్న పోస్టల్ ఉద్యోగులు

హుజూరాబాద్ టౌన్, ఫిబ్రవరి 20 : కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన 2023 పోస్టల్ చట్టాన్ని ఉపసంహరించుకోకపోతే సమ్మెను ఉధృతం చేస్తామని పోస్టల్ ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు మహేందర్ హెచ్చరించారు. కేంద్ర పోస్టల్ జాయింట్ యాక్షన్ పిలుపు మేరకు గురువారం మూడోరోజు నిరసనలో హుజూరాబాద్ హెడ్ పోస్టాఫీస్ ఉద్యోగులు పాల్గొన్నారు. నల్ల బ్యాడ్జీలు ధరించి, ఉద్యోగుల సమస్యలను పరిష్కరించా లని పోస్టాఫీస్ ఎదుట నిరసన తెలిపారు. దశల వారీ పోరాటం తర్వాత మార్చి 18 నుంచి పోస్టల్ ఉద్యోగుల నిరవధిక సమ్మె కొనసాగనుందన్నారు. జక్కు రజనీకాంత్, గోపి కిషన్, బత్తిని రాజకుమార్, చిలుకమారి ప్రవీణ్, సందీప్, వేణుగోపాల్, శివం సింగ్, తిరుపతి నాయక్, హరీశ్, సతీశ్, స్వామి, రాజేశ్, శివాజీ, అపూర్వ పాల్గొన్నారు.

ఏకపక్షంగా వ్యవహరిస్తున్న కేంద్రం

మాట్లాడుతున్న చాడ వెంకటరెడ్డి

తెలంగాణ చౌక్, ఫిబ్రవరి 20 : కేంద్ర ప్రభుత్వం ఏకపక్షంగా వ్యవహరి స్తోందని, సుప్రీం కోర్టులో ఎన్నికల కమిషన్‌కు సంబంధించిన కేసు విచారణలో ఉన్నా.. ప్రధాన ఎన్నికల కమి షనర్‌గా జ్ఞానేశ్వర్‌ను నియమిం చడం ప్రధాని నరేంద్ర మోదీ నియంత పాలనకు నిదర్శనమని సీపీఐ జాతీయ కార్యవర్గ సభ్యుడు చాడ వెంకటరెడ్డి పేర్కొన్నారు. నగరంలోని ఆ పార్టీ కార్యాలయం బద్దం ఎల్లారెడ్డి భవనంలో జిల్లా కార్య దర్శి మర్రి వెంకటస్వామి, జిల్లా కమిటీ సభ్యులతో కలిసి గురువారం విలేకరుల సమా వేశంలో ఆయన మాట్లాడారు. మోదీ దేశాన్ని నియంతృత్వం వైపు తీసుసుకెళ్లుతున్నాడని మండిపడ్డారు. కేంద్ర ప్రభుత్వం వ్యతిరేక విధానాలపై సీపీఐ నిరంతర పోరాటలను కొన సాగిస్తుందన్నారు. ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు కసిరెడ్డి మణికంఠరెడ్డి, నాయకులు పైడి పల్లి రాజు, యుగేందర్. సదాశివ, హేమంత్, శ్రీనివాస్‌రెడ్డి పాల్గొన్నారు.

తాగునీటి ఎద్దడి లేకుండా చూడాలి

- గ్రామాల్లో నీటి వనరులను సమకూర్చుకోవాలి
- జిల్లా పంచాయతీ అధికారి పవన్ కుమార్

మాట్లాడుతున్న జిల్లా పంచాయతీ అధికారి పవన్ కుమార్

మానకొండూర్ రూరల్, ఫిబ్రవరి 20 : ఎండాకాలం అన్ని గ్రామాల్లో ప్రజలకు సరిపడేలా తాగునీరు అందుబా టులో ఉండేలా ముందస్తు ప్రణాళికలను తయారు చేసుకో వాలని జిల్లా పంచాయతీ అధికారి పవన్ కుమార్ పంచా యతీ కార్యదర్శులకు, మిషన్ భగీరథ అధికారులకు సూచిం చారు. గురువారం మానకొండూర్ మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో మిషన్ భగీరథ, పంచాయతీ కార్యదర్శు లతో అవగాహన సమావేశాన్ని ఎంపీడీవో వరలక్ష్మి ఆధ్వ ర్యంలో నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా పంచాయతీ అధికారి పవన్‌కుమార్ మాట్లా డుతూ, రానున్నది ఎండాకాలం అన్ని గ్రామాల్లో ప్రజలకు సరిపడేలా తాగునీరు అందుబాటులో ఉండేలా ముందస్తు ప్రణాళికలను తయారు చేసుకోవాలని సూచించారు. ఇప్పటికే గ్రామాల్లో సరిపడేలా మిషన్ భగీరథ నీరు అందు తుందా, లేకపోతే గ్రామాలోని పంచాయతీ కార్యదర్శులు సొంత నీటి వనరులైన బోర్లు, బావులను సమకూర్చుకునేలా ముందస్తు ప్రణాళికలను తయారు చేసుకోవాలన్నారు. గ్రా మాల్లో ఇప్పటికే ఉన్న వాటర్ ట్యాంక్‌లు సరిగా ఉన్నాయా, ఏమైనా మరమ్మతులు ఉంటే వెంటనే చేయించాలనీ, ట్యాంక్‌ల చుట్టూ క్లోరినేషన్‌తో పాటు పరిశుభ్రతను పాటిం చాలని వివరించారు. రోగాలు ప్రభలకుండా ఉండాలంటే నీటిని క్లోరినేషన్ చేయించేలా, సిబ్బందికి ఆదేశించాలన్నారు. మిషన్ భగీరథ అధికారులు, పంచాయతీ కార్యదర్శులు, అధి కారులు సమన్వయంతో పనిచేయాలన్నారు. ఈ కార్యక్ర మంలో మిషన్ భగీరథ ఎస్ఈ కే రాములు, ఈఈ జే రాంకు మార్, ఈఈ ఇంట్రా అంజన్‌రావు, ఎంపీవో కిరణ్ కుమార్, మిషన్ భగీరథ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

ఆర్మ్‌డ్ రిజర్వు మొబిలైజేషన్ ముగింపు

పరేడ్ నిర్వహించిన సాయుధ బలగాలు

గౌరవ వందనం స్వీకరిస్తున్న అడీషనల్ డీసీపీ లక్ష్మీనారాయణ

రాంనగర్, ఫిబ్రవరి 20 : ఏటా ఆర్మ్‌డ్ రిజర్వు పోలీసులకు శిక్షణలో భాగంగా నిర్వ హించే వార్షిక మొబిలైజేషన్ కార్యక్రమం గురువారం ముగిసింది. ఈ సందర్భంగా డి మొబిలైజేషన్‌ను పరేడ్ పోలీసు కమిషనరేట్ పరేడ్ గ్రౌండ్‌లో నిర్వహించారు. సాయుధ బలగాల పోలీసులు పాల్గొన్నారు. ఈ సంద ర్భంగా కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన అడీషనల్ డీసీపీ లక్ష్మీనారాయణ మాట్లాడుతూ, శాంతి భద్రతల సమస్యలు తలెత్తినపుడు వాటిని అదుపు చేసేందుకు ముఖ్యంగా ఆర్మ్‌డ్ రిజర్వు పోలీసుల సేవ లు వినియోగించుకోనున్నట్లు తెలిపారు. ఈ మొబిలైసెషన్‌లో భాగంగా సాయుధ బల గాల పోలీసులకు, విధులకు సంబంధించిన ఆర్మ్ డ్రిల్, వెపన్ డ్రిల్, పరేడ్, మాబ్ ఆపరే షన్, వెపన్ ఫైరింగ్ అన్ని అంశాల్లో 20 రో జుల పాటు శిక్షణ అందించినట్లు వివరించా రు. రిజర్వు ఇన్‌స్పెక్టర్లు రజినీకాంత్, జానీ మియా, శ్రీధర్ రెడ్డి, సురేశ్ పాల్గొన్నారు.

విధులకు 15 మంది ఆర్టిజన్ల గైర్హాజరు

- ఐదుగురిని అరెస్ట్ చేసిన పోలీసులు
- ఉన్నతాధికారులకు నివేదిక
- ఆందోళనలో ఆర్టిజన్లు

వన్ టౌన్ పోలీస్ స్టేషన్‌లో అరెస్టయిన ఆర్టిజన్ కార్మికులు

ముకరంపుర, ఫిబ్రవరి 20 : డిమాండ్ల సాధన కోసం ఆర్టి జన్ కార్మికులు గురువారం ఆర్టిజన్ కన్వర్షన్ జేఏసీ ఆధ్వర్యంలో తలపెట్టిన చలో విద్యుత్ సౌధ కార్యక్రమాన్ని అడ్డుకునేందుకు ప్రభుత్వం విఫలయత్నం చేసింది. విధులకు గైర్హాజరయ్యే కార్మి కులను టర్మినెట్ చేయాలని విద్యుత్ సంస్థల ఉన్నతాధికారులు బుధవారం ఆదేశాలు జారీ చేసింది. ఈ మేరకు గురువారం ప్రత్యేకంగా హాజరు నమోదు చేసి, విధులకు హాజరుకాని ఆర్టి జన్ కార్మికుల వివరాలను ప్రధాన కార్యాలయాలకు పంపించా లని ఆదేశాల్లో పేర్కొన్నారు. కాగా, పోలీసులు కార్మికులు హైద రాబాద్ తరలివెళ్లకుండా కార్మికులను ఎక్కడికక్కడ అరెస్టు చేసి, పోలీస్‌స్టేషన్లకు తరలించారు. కరీంనగర్ సర్కిల్ పరిధిలో మొ త్తం 320 ఆర్టిజన్ కార్మికులు ఉండగా, గురువారం 296 మంది విధులకు హాజరయ్యారు. 15 మంది విధులకు రాకపోగా మరో 9 మంది ఇదివరకే సెలవుల్లో ఉన్నారు. విద్యుత్ సౌధకు వెళ్ల కుండా కరీంనగర్‌లో నలుగురిని వన్‌టౌన్, త్రీటౌన్ పోలీసులు అరెస్టు చేయగా, సిరిసిల్లలో ఒక్కరిని అక్కడి పోలీసులు అరెస్టు చేశారు. అరెస్ట్ అయిన వారిలో విద్యుత్ ఆర్టిజన్ కన్వర్షన్ కరీం నగర్ జేఏసీ చైర్మన్ శివ కృష్ణ, నాయకులు మద్దెల శ్రీనివాస్, పీ సంతోష్, జీవన్, ధర్మేందర్ ఉన్నారు. విధులకు హాజరు కాని ఆర్టిజన్ల వివరాలతో కూడిన నివేదికను కరీంనగర్ సర్కిల్ కార్యా లయ అధికారులు ఉన్నతాధికారులకు నివేదించారు. ట్రాన్స్ కోలో సైతం పలువురు విధులకు హాజరు కాని ఆర్టిజన్ల వివరా లను సేకరించినట్లు సమాచారం. అధికారులు ఏ నిర్ణయం తీసు కుంటారోనని కార్మికులు ఆందోళన చెందుతున్నారు.

విద్యార్థుల్లో పరీక్షల ఫోబియా పోగొట్టాలి

మార్క్స్‌షీట్‌లను తనిఖీ చేస్తున్న సభ్యులు

శంకరపట్నం, ఫిబ్రవరి 20 : పదోతర గతి విద్యార్థుల్లో పరీక్షలంటే ఉండే ఫోబి యాను తొలగించి, ఆత్మ విశ్వాసం కలిగిం చాలని ఇంటర్నల్ మార్క్స్ మానిటరింగ్ అధికారి జీవన్‌రెడ్డి సూచించారు. గురు వారం పదోతరగతి ఇంటర్నల్ మార్క్స్ టీం సభ్యులు మొలంగూర్‌తో పాటు తాడికల్, ఎరడపల్లి జడ్పీ ఉన్నత పాఠశాలలు, ఆల్ ఫ్రెడ్ నోబెల్ స్కూల్‌ను సందర్శించారు. ఈ సందర్భంగా జీవన్‌రెడ్డి మాట్లాడుతూ, రానున్న పరీక్షల్లో ఉత్తమ మార్కుల సదా నందం ఉపాధ్యాయులు కృషి చేయాలని సూచించారు. ఈ సందర్భంగా టీం సభ్యులు పది విద్యార్థుల ఇంటర్నల్ ఎగ్జామ్స్ రికార్డులను పరిశీలించారు. అలాగే పాఠశాల రికార్డులను తనిఖీ చేసి, సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో టీం సభ్యులు ఏ వెంకటేశ్వర్లు, ఎన్ శ్రీనివాస్, హెచ్ఎంలు శ్రీనివాస్‌రావు దేశ్‌ముఖ్, బాబు, ఆదిలక్ష్మి, భాగ్యలక్ష్మి, శారద, ఉపా ధ్యాయులు పాల్గొన్నారు.

అంతర్గత మార్కుల పరిశీలన

గంగాధర, ఫిబ్రవరి 20 : మండలంలోని లక్ష్మీదేవిపల్లి నరేంద్ర పాఠశాలలో 10వ తర గతి అంతర్గత మార్కులను తనిఖీ బృందం సభ్యులు గురువారం పరిశీలించారు. ప్రభుత్వం నిర్దేశించిన ప్రకారం.. ప్రతి విద్యార్థి 20 మార్కులకు రికార్డు రాయాలని, నా లుగు స్థాయిల్లో విద్యార్థులు సామర్థ్యాన్ని బట్టి మార్కులు కేటాయిస్తారని తెలిపారు. తనిఖీ బృందం సభ్యులు శ్రీనివాస్, సంపత్, కరస్పాండెంట్ రాజేశం పాల్గొన్నారు.

ఖాదీ వస్త్రాలపై ప్రత్యేక తగ్గింపు

హౌసింగ్ బోర్డు కాలనీ, ఫిబ్రవరి 20 : మహాశివ రాత్రి, హోలీ, ఉగాది, రంజాన్, పండుగల సందర్భంగా జిల్లా కేంద్రంలోని రూరల్ పోలీస్‌స్టేషన్ సమీ పంలోని మెట్‌పల్లి ఖాదీ భవన్‌లో వచ్చే నెల వరకు ఖాదీ వస్త్రాలపై 40 శాతం ప్రత్యేక తగ్గింపు ధరలకు ఖాదీ వస్త్రాలు లభిస్తాయని, సంస్థ చైర్మన్ కే విద్యాసా గర్ రావు, ఖాదీ భవన్ మేనేజర్ వీ భిక్షపతి ఒక సంయుక్త ప్రకటనలో తెలిపారు. లక్షలాది మంది నేత, వడుకు కార్మికులకు ఉపాధి కల్పిస్తున్న ఖాదీ గ్రామీణ పరి శ్రమలను ప్రోత్సహించి, ఖాదీవస్త్రాలు కొనుగోలు చేయాలని వారు కోరారు.

రంజాన్‌లో మౌలిక సౌకర్యాలు కల్పించాలి

కార్పొరేషన్, ఫిబ్రవరి 20 : మార్చి 2 నుంచి ప్రారంభమవుతున్న రంజాన్ మాసంలో ఎక్కడా ఇబ్బందులు లేకుండా అన్ని చర్యలు, ఏర్పాట్లు చేయాలని కోరుతూ ఎంఐఎం నాయకులు గురువారం నగర కమిషనర్ చాహత్ భజ్‌పా యీని కలుసుకొని వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంఐఎం అధ్య క్షుడు గులాం అహ్మద్ హుస్సేన్, మాజీ డిప్యూటీ మేయర్ అబ్బాస్ సమీ, నగర ప్రధాన కార్యదర్శి సయ్యద్ బర్కత్ అలీ, నాయకులు ఖమురుద్దీన్, అతిన, ఇబ్రహీం, అఖిల్ ఫిరోజ్, శర్ఫుద్దీన్ పాల్గొన్నారు.

మండలంలో వ్యవసాయేతర భూముల నమోదు

కరీంనగర్ రూరల్, ఫిబ్రవరి 20 : వ్యవసాయేతర భూముల పూర్తి వివరాలను గురువారం నుంచి అన్‌లైన్‌లో నమోద్ చేసే ప్రక్రియ రెవెన్యూ, వ్యవసాయా ధికా రులు ప్రారంభించారు. రాష్ట్ర ప్రభుత్వం రైతు భరోసా పథకం అమలు చేసేం దుకు సాగు భూముల వివరాల సేకరణ చేపట్టింది. గురువారం తహసీల్దార్ కార్యాల యంలో తహసీల్దార్ రాజు, ఏవో సత్యం, ఏఈవో పైడితల్లి వ్యవసాయేతర భూముల వివరాలను అన్‌లైన్‌లో నమోద్ చేస్తున్నట్లు తెలిపారు. దీనిలో భాగంగా బొమ్మకల్, చేగుర్తి, దుర్శేడ్, ఎలబోతారం, ఇరుకుల్ల, జూబ్లీనగర్, నగునూర్, నల్లగుంటపల్లి, గ్రామాల్లో మొత్తం 36.35 ఎకరాల వివరాలను అన్‌లైన్ చేశారు. వ్యవసాయేతర భూముల అన్‌లైన్ నమోద్ ప్రక్రియ శనివారం వరకు పూర్తి చేయనున్నట్లు అధికారులు తెలిపారు.

బస్సు టికెట్‌పై రాయితీ

తెలంగాణచౌక్, ఫిబ్రవరి20 : కరీంనగర్, గోదావరిఖని నుంచి బెంగళూర్ వెళ్లే అన్ని రకాల సర్వీసుల్లో టికెట్ చార్జీపై పది శాతం రాయితీ కల్పిస్తున్నట్లు ఆర్టీసీ కరీంనగర్ రీజియన్ మేనేజర్ బీ రాజు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని అయన ప్రయాణికులను కోరారు.

ఎన్‌హెచ్ రోడ్డు నిర్మాణ పనులు అడ్డగింత

శంకరపట్నం, ఫిబ్రవరి 20 : తనకు పూర్తిస్థాయి పరిహారం అందలేదని ఇప్పలపల్లి గ్రామానికి చెందిన ఓ రైతు జాతీయ రహదారి నిర్మాణ పనులను అడ్డుకున్నాడు. రైతు వెంగళ శ్రీనివాస్ తెలిపిన వివరాల ప్రకారం.. తాడికల్ శివారులో తనకు గల 166 సర్వే నంబర్‌లో 23 గంటల వ్యవసాయ భూమి రోడ్డు నిర్మాణంలో కోల్పోతుండగా, అతడికి గుంటకు రూ. 56 వేల చొప్పున పరిహారం రావాల్సి ఉండగా, అధికారులు కేవలం రూ. 35 వేల చొప్పున చెల్లిం చినట్లు తెలిపాడు. గతంలో తాను ఆర్డీవో, జిల్లా కలెక్టర్‌కు విన్నవించినా పూర్తి పరిహారం అందలేదని తెలిపాడు. దీంతో గురువారం నిర్మాణ పనులను అడ్డుకు న్నానని తెలిపాడు. కాగా, పనుల అడ్డగింత సమాచారం తెలుసుకున్న తహసీల్దార్ భాస్కర్ అక్కడకు చేరుకోగా, తనకు పూర్తి పరిహారం చెల్లించి న్యాయం చేయాలని తహసీల్దార్‌తో ప్రాధేయపడ్డాడు. చివరకు పోలీసులు అతనిని పోలీస్‌స్టేషన్ తరలించారు. పనులు అడ్డగించనని హామీ తీసుకొని వదిలేసినట్లు తెలిసింది.

స్కాలర్‌షిప్ చెక్కుల పంపిణీ

గంగాధర, ఫిబ్రవరి 20 : మాల్బార్ గోల్డ్ ట్రస్ట్ సౌజన్యంతో గంగాధర ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థినులు 20 మందికి రూ.1,62,000 విలువైన స్కాల ర్‌షిప్ చెక్కులను డీఐఈవో జగన్మోహన్‌రెడ్డి, ఎంపీడీవో రాము గురువారం కళా శాలలో పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, విద్యార్థులు ఇంట ర్మీడియట్ పరీక్షలకు సిద్ధం కావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ సత్యనారాంజనేయ, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

చెక్కులు పంపిణీ చేస్తున్న డీఐఈవో జగన్మోహన్‌రావు

నేటి నుంచి పత్తి కొనుగోళ్ల పునరుద్ధరణ

ముకరంపుర, ఫిబ్రవరి 20 : కరీంనగర్ జిల్లాలో శుక్రవారం నుంచి పత్తి కొనుగోళ్లను పునరుద్ధరిస్తున్నారు. ఆధార్ సర్వర్‌లో ఏర్ప డిన సాంకేతిక లోపాల కారణంగా కొద్ది రోజు లుగా సీసీఐ కొనుగోళ్లు నిలిపివేసింది. ఇపుడు ఈ లోపాలు సవరించడంతో ఈ నెల 21 నుంచి అన్ని సీసీఐ కొనుగోలు కేంద్రాల్లో పత్తి కొనుగోళ్లు ప్రారంభిస్తున్నట్లు మార్కెటింగ్ అధి కారులు తెలిపారు. పత్తి విక్రయానికి వచ్చే రైతులు తమ వెంట ఆధార్ కార్డు, పట్టాదారు పాసుపుస్తకం, ఆధార్‌తో అనుసందానమైన బ్యాంక్ పాసు పుస్తకం జీరాక్స్ ప్రతులను తప్పని సరిగా తీసుకొని రావాలని అధికా రులు విజ్ఞప్తి చేస్తున్నారు.

హోటల్ మేనేజ్ మెంట్ ఫలితాల విడుదల

కమాన్‌చౌరస్తా, ఫిబ్రవరి 20 : శాతవాహన యూనివర్శిటీ పరిధిలో హోటల్ మేనేజ్ మెంట్ 1, 3, 5 సెమిస్టర్ ఫలితాలు విడుదల చేసినట్లు పరీక్షల నియంత్రణ అధికారి శ్రీరంగ ప్రసాద్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. 2024 డిసెంబర్‌లో నిర్వహించిన పరీక్షల ఫలితాలు http://103. 119. 113. 10 7.84, www. satavahana.ac.inలో అందుబాటులో ఉంచినట్లు తెలిపారు.

నిబంధనల మేరకే ఉద్యోగోన్నతులు

కార్పొరేషన్, ఫిబ్రవరి 20 : కరీంనగర్ నగరపాలక సంస్థలో చేపడుతున్న ఉద్యో గోన్నతుల విషయంలో నిబంధనల మేర కు.. మాత్రమే చేపడుతున్నామని నగర కమి షనర్ చాహత్ భజ్‌పాయ్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ముఖ్యంగా వారి వా రి పోస్టింగ్‌లు, కార్యాలయంలో ఉన్న ఖాళీ లను అనుసరించి అర్హతలు, నిబంధనల మేరకు.. ఉద్యోగోన్నతులు జరుగుతాయ న్నారు. ఎవైనా సమస్యలున్నా తమ దృష్టికి వస్తే చర్యలు తీసుకుంటామని తెలిపారు.

మత్తు వద్దు.. జీవితం ముద్దు

కొత్తపల్లి, ఫిబ్రవరి 20 : కరీంనగర్ రూరల్ ఎక్సైజ్‌స్టేషన్ ఆధ్వర్యంలో గురు వారం మండలంలోని ఆసిఫ్‌నగర్ ఉన్నత పాఠశాలలో మత్తు పదార్థాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా మత్తు పదార్థాలకు వ్యతిరేకంగా విద్యార్థు లతో ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం కాన్సి యస్నేస్ క్లబ్ ఏర్పాటు చేశారు. ఈ సంద ర్భంగా ఎక్సైజ్ ఎస్ఐ విజయభాస్కర్ మా ట్లాడుతూ, యువత మత్తు పదార్థాల భారీ నపడి భవిష్యత్‌ను నాశనం చేసుకోవద్దన్నా రు. మత్తు పదార్థాలతో మానసికంగా, శారీ రకంగా, ఆర్థికంగా ఎదురయ్యే ఇబ్బందు లను విద్యార్థులకు వివరించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, ఎక్సైజ్ సిబ్బంది పాల్గొన్నారు.

హక్కులపై అవగాహన

మాట్లాడుతున్న రవికుమార్

తిమ్మాపూర్, ఫిబ్రవరి 20 : మండలం లోని రామకృష్ణకాలనీలోని వాగేశ్వరి ఇంజి నీరింగ్ కళాశాలలో 'అఖిల భారతీయ గ్రహత్ పంచాయతీ' ఆధ్వర్యంలో విద్యార్థు లకు అవగాహన సదస్సు నిర్వహించారు. శాతావాహన యూనివర్సిటీ రిజిస్ట్రార్ ప్రొఫె సర్ జాస్తి రవికుమార్ విద్యార్థులకు అవగా హన కల్పించారు. వినియోదారుల రక్షణ చట్టంపై ప్రతి ఒక్కరూ తెలుసుకోవాలని, వస్తువులు కొనే ముందు జాగ్రత్తలు తీసుకో వాలని సూచించారు. వస్తువులు కొన్న బిల్లు లను జాగ్రత్తగా ఉంచుకోవాలని సూచించా రు. అడ్వకేట్ పొన్నం మల్లయ్య గౌడ్, ప్రజ్ఞ భారతి రాష్ట్ర జాయింట్ సెక్రటరీ నిరంజన్ చారి, కళాశాల డైరెక్టర్ ప్రకాశ్‌రెడ్డి, ప్రిన్సిపాల్ శ్రీనివాస్, వెంకటరెడ్డి పాల్గొన్నారు.

స్నేహితుడి కుటుంబానికి అండగా..

బాండ్ అందజేస్తున్న స్నేహితులు

తిమ్మాపూర్, ఫిబ్రవరి 20 : చిన్ననాటి నుంచి కలిసి చదువుకున్న స్నేహితుడు అనా రోగ్యంతో కన్నుమూయగా.. చిన్ననాటి స్నేహితులంతా కలిసి ఆర్థిక సాయం చేసి అండగా నిలిచారు. మండలంలోని రామకృ ష్ణకాలనీలోని సుభాష్‌నగర్‌కు చెందిన బోల్ల సంతోష్ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. ఆయనకు భార్య, బిడ్డ, కొడుకు ఉండగా, పది, ఇంటర్ స్నేహితులంతా కలిసి అండగా ఉండాలని సంతోష్ కూతురు పేరు మీద రూ. 31 వేలు ఫిక్స్ చేసి, గురు వారం బాండ్ అందజేశారు. భవిష్యత్‌లో అండగా ఉంటామని హామీ ఇచ్చారు. తోట పల్లి అనిల్, ఆవుల శ్రీకాంత్, సురేశ్, కోతి రాజు, బోల్ల శ్రీనివాస్, రాజు పాల్గొన్నారు.

అప్రమత్తంగా ఉండాలి

తిమ్మాపూర్, ఫిబ్రవరి 20 : ప్రతి ఒక్క రూ సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండా లని ఎల్ఎండీ ఎస్ఐ వివేక్ విద్యార్థులకు సూచించారు. మండల కేంద్రంలో గురు వా రం సాయంత్రం సైబర్ నేరాలు, డ్రగ్స్ తదితర అంశాలపై ఇంజినీరింగ్, డిప్లొమా విద్యార్థులకు అవగాహన కల్పించారు. యువకులు క్రమశిక్షణతో ఉండాలని భవి ష్యత్ ఉన్నతమైన లక్ష్యాలను ఏర్పరచు కొని సహకారం దిశగా వెళ్లాలని సూచిం చారు. చెడు వ్యసనాలకు దూరంగా ఉండి తల్లిదండ్రుల కలలను నెరవేర్చాలని, బంగారు భవిష్యత్‌ను తీర్చిదిద్దుకోవాలని సూచించారు.

అవగాహన కల్పిస్తున్న ఎస్సై వివేక్

వేతన వెతలు..

- నాలుగైదు నెలలుగా ఎదురుచూపులు
- అధికారుల చుట్టూ ప్రదక్షిణలు
- భారమవుతున్న కుటుంబ పోషణ
- అందోళనలో కలెక్టరేట్ దినసరి కూలీలు

కలెక్టరేట్, ఫిబ్రవరి 20 : ప్రభుత్వ కార్యా లయాల్లో ఏండ్ల తరబడి విధులు నిర్వర్తిస్తున్న దినసరి కూలీలను కూడా కాంగ్రెస్ ప్రభుత్వం దగా చేస్తోంది. నెలంతా కష్టపడితే ఇచ్చేది అవ గింజంతే అన్నట్లుగా ఉంటే, ఆ మొత్తం కూడా అందజేయకుండా నెలల తరబడి తాత్సారం చేస్తుండడంపై ఆగ్రహావేశాలు వ్యక్తమవుతు న్నాయి. ప్రభుత్వోద్యోగులతో పోటీ పడి వారి కప్పగించే పనులు చేస్తున్నా, వేతన విడుద లలో కనీస కనికరం లేకుండా వ్యవహరిస్తుం డడంపై సర్వత్రా విమర్శలు వెల్లువెత్తుతు న్నాయి. ఎన్నికల ముందు వారికి ఇచ్చిన హామీలు అటకెక్కించినా, నామమాత్రపు వేత నంతో రాత్రింబవళ్లు ఊడిగం చేస్తుండగా, ఇచ్చే కొద్దిపాటి జీతమైనా సక్రమంగా విడు దల చేయకపోవడం చిరుద్యోగులపై కాంగ్రెస్ ప్రభుత్వానికున్న చిత్తశుద్ధి తేటతెల్లమవుతుం దనే ఆరోపణలు వస్తున్నాయి. తమను ఎప్ప టికైనా క్రమబద్ధీకరిస్తుందనే ఆశతో తక్కువ వేతనానికైనా నిబద్ధతతో రెండు దశాబ్దాలుగా విధులు నిర్వర్తిస్తుంటే, నాలుగైదు నెలల నుంచి వారి భత్యం విడుదల చేయకపోవ డంపై తీవ్రంగా మండిపడుతున్నారు. దినసరి, ఔట్‌సోర్సింగ్, కాంట్రాక్టు పద్ధతిలో ఇక నుంచి ఉద్యోగాలు చేయాల్సినవసరం లేదు. మిమ్మ ల్నందరిని క్రమబద్ధీకరిస్తామంటూ ఎన్నికల ప్రచారంలో ఊదరగొట్టిన ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, నెలల తరబడి తమను పస్తులుం చడంపై దినసరి ఉద్యోగుల కుటుంబాల్లో అస హనం వ్యక్తమవుతోంది. వచ్చే కొద్దిపాటి జీతంతో కుటుంబాలను నెట్టుకొచ్చే తాము గత డిసెంబర్ నుంచి చెల్లింపులు నిలిచిపోవ డంతో, పూట గడవని స్థితికి తమ కుటుం బాలు చేరుకున్నాయని ఆవేదన వ్యక్తం చేస్తు న్నారు. కలెక్టరేట్‌లోని పలు ప్రభుత్వ విభా గాల్లో స్వీపర్లు, హౌస్ కీపర్లు, స్కావెంజర్లు, రాత్రి వాచ్‌మెన్లు, డ్రైవర్లు, ఆఫీసు సబార్డి నేట్లు, తోటమాలి, వంట మనుషులుగా, ఇత రత్రా పనుల కోసం 40 మంది వరకు విధులు నిర్వర్తిస్తున్నారు. వారికి ప్రతినెలా కేవలం రూ.8,500 వరకు మాత్రమే వేతన రూప కంగా అందజేస్తున్నారు. దినసరి పద్ధతిలో వీరిని నియమించగా, గత ఇరవై ఏండ్లుగా కొనసాగుతున్నారు. వీరకందజేసే వేతనం కూడా ప్రతి నెల క్రమం తప్పకుండా పంపిణీ చేయాల్సి ఉంటుంది. అయితే, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన అనంతరం వేతనాల విడుదలలో జాప్యం కలుగుతుం డగా, గతేడాది నవంబర్ నుంచి వీరిలో అత్య ధిక మందికి వేతనాలు జమ చేయలేదని తెలు స్తోంది. దీంతో, వారంతా నిత్యం అధికారుల చుట్టూ తిరుగుతుండగా, ఇదిగో అదిగో అంటూ మభ్యపెడుతున్నారని చిటపటలాడు తున్నారు. వచ్చే కొద్దిపాటి జీతంలో నుంచే పిల్లల చదువులు, కుటుంబ పోషణ, తల్లిదం డ్రుల వైద్య ఖర్చులు చేయాల్సి ఉండడంతో, అప్పులు చేయాల్సి వస్తోందని వాపోతు న్నారు. అయితే, వారిలో అత్యధికులు ఉన్న తాధికారుల ఇండ్లలో, వారి క్యాంపు కార్యాల యాల్లో విధులు నిర్వర్తిస్తున్న వారే ఉన్నా, సకాలంలో వేతనాలు రాకపోవడం వెనుక ప్రభుత్వం బడ్జెట్ విడుదల చేయకపోవడమే నని తెలుస్తోంది. అధికారులు వారి బాధలు గమనించి తృణమో, ఫణమో ఇచ్చినా అవి ఏ మూలకు సరిపోవడం లేదని దినసరి కూలీలు బాధపడుతున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి సత్వరమే బడ్జెట్ విడుదల చేయా లని కోరుతున్నారు.

మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ పరామర్శ

లక్ష్మి మృతదేహానికి నివాళులర్పిస్తున్న మాజీ ఎమ్మెల్యే రవిశంకర్

గంగాధర, ఫిబ్రవరి 20 : మండ లంలోని మధురానగర్ గ